www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 4 జనవరి 2024



ఖైదీల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - కడప

ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పురుషులు, మహిళ కేంద్ర కారాగారాలు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించారు. అక్కడ న్యాయవిజ్ఞాన సదస్సును జడ్జి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్త వహించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళనలో భారీ సంఖ్యలో పాల్గొన్న అంగన్వాడీలు

దద్దరిల్లిన కలెక్టరేట్

అంగన్వాడీల ఆందోళనకు పార్టీలు, ప్రజా సంఘాల నాయకుల మద్దతు

భారీగా మోహరించిన పోలీసులు

హామీలు అమలు చేసే వరకూ పోరాటం ఆగదు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. జిల్లాలోని 36 మండలాల నుంచి అంగన్‌వాడీలు కదం తొక్కారు. కలెక్టరేట్ వద్దకు చేసుకుని తమ నిరసన తెలియజేశారు. హామీలు అమలు చేయాలనే నినాదాలతో హోరెత్తించారు. శాంతియుత నిరసన తెలియజేసేందుకు వచ్చిన అంగన్‌వాడీలను నిరోధించేందుకు పోలీసులు భారీగా మోహరించారు. అంగన్‌వాడీల కంటే ముందే పోలీసులు కలెక్టరేట్ చేరుకుని బాఉరికేడ్స్, ముళ్లకంచె అడ్డుగా వేశారు. వీటిని లెక్కచేయకుండా వందలాది మంది రోడ్డుపైనే బైఠాయించారు. ఉదయం ప్రారంభమైన నిరసన సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మధ్యాహ్నం రోడ్డుపైనే ఇంటి నుంచి తెచ్చుకున్న అన్నం తిన్నారు.

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాత్రమే కోరుతున్నారని చెప్పారు. నాలుగున్నర సంవత్సరం సమయం ఇచ్చారని, సిఎం స్పందించక పోవడంతో విధిలేని పరిస్థితిలో సమ్మెలో వెళ్లారని తెలిపారు. సమ్మెను విచ్ఛినం చేసేందుకు బెరింపు దోరణలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,03,000 మంది అంగన్‌వాడీలను తొలగిస్తామనడం సమంజసం కాదన్నారు. సమ్మె కార్మికుల హక్కు అన్నారు. 2003లో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత లక్ష మంది కార్మికులను తొలగిస్తే అది చెల్లదని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. 2004 ఎన్నికల్లో ఆమె ఓడిపోయిందని తెలిపారు. సమ్మెను బ్రిటిష్ కాలంలోనే సాధించుకున్నామన్నారు. హామీలు అమలు చేయకుంటే జగన్‌కు 2024లో అంగన్‌వాడీల సత్తా ఏంటో చూపిస్తారని హెచ్చరించారు. మంచిని స్వాగతిస్తాని చెప్పారు. రిటైర్డ్ మెంట్ వయసు పెంపు, మినిసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడం, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారనే ప్రచారం, పేదలకు బటన్ నొక్కి ఆర్థిక సహాయం చేయడాన్ని తాము అభినందిస్తున్నామని పేర్కొన్నారు. సమ్మె సరదాగా చేయడం లేదని కడుపు మండి చేస్తున్నారని తెలిపారు. విజయం సాధించే వరకు పోరాటం సాగుతుందని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీల మద్దతు కోరామన్నారు. వీరంత కేవలం అంగన్‌వాడీల సమస్యలపై మాత్రమే మాట్లాడలని నిబంధన పెట్టామని పేర్కొ న్నారు. తెలంగాణాలో రేపోమాపో రూ.18వేలు చేయనున్నారని పేర్కొన్నారు. ఇక్కడ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పనిచేసేవారంతా ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ వర్గాలు మాత్రమే అన్నారు. మనిషి బ్రతకాలంటే కనీస వేతనం అవసరమని చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ కోర్టుకు వెళ్లండి అంటున్నారు, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి నోరు విప్పడం లేదని చెప్పారు. మంత్రులు మంచి కబరు చెబితే నోట్లో చెక్కర పోస్తాం, లేదంటే మట్టి పోస్తామన్నారు. ప్రభుత్వం దిగివచ్చేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి.చంద్రశేఖర్, జి.చంద్ర, సిఐటియు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్, ఎల్.నాగసుబ్బారెడ్డి, టిడిపి కమలాపురం ఇన్‌ఛార్జీ పుత్తా నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు శివారెడ్డి, విష్ణుప్రీతం రెడ్డి, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మిదేవి, ఎల్ఐసి యూనియన్ రఘునాధరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులురెడ్డి, సిపిఎం నాయకులు శివకుమార్, బైరవ ప్రసాద్, సత్యం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఐ.ఎన్.సుబ్బమ్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి సునీల్, యూనియన్ అర్బన్ కార్యదర్శి అంజనీదేవి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు



కలెక్టరేట్ ఎదుట ఆందోళనలో పాల్గొన్న అంగన్వాడీలు

ఉద్రిక్తత

అధికారులు, మున్సిపల్ కార్మికుల మధ్య వాగ్వాదం

నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

పొర్లు దండాలు పెడుతూ ఆందోళన

9వ రోజు పంగనామాలతో వినూత్న నిరసన

ప్రజాశక్తి-కడప అర్బన్

గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆందోళన బుధవారం ఉద్రిక్తతకు దారి తీసింది. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్దకు తెల్లవారుజామునే భగత్‌సింగ్‌నగర్‌కు వెళ్లే క్లాప్ ఆటోలను కార్మికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు, కార్మికులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసులు మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సుంకర రవి, జయసింహ, నరసింహులను అరెస్టు చేశారు. మరో వైపు కార్పొరేషన్ ఎదుట నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా కార్మికులు పొర్లు దండాలు పెడుతూ తమ నిరసన తెలియజేశారు. ఆనందరావు అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో సిఐటియు నగర సహాయ కార్యదర్శి ఇత్తడి ప్రకాష్ మాట్లాడుతూ సమ్మె మొదలై 9 రోజుల అవుతున్నా ఈ ప్రభుత్వనికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఇంతవరకు ఈ ఉద్యమం శాంతియుతంగా చేశామని, అధికారుల చర్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని తెలిపారు. నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుపాటి శ్రీరామ్ మాట్లాడుతూ డిమాండ్ పరిష్కరించే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంచిపాటి తిరుపాల్, గోపి, కిరణ్, శ్రీధర్ బాబు, నాగరాజు, ఆదాము, వై.రమేష్ సి. కొండయ్య, దస్తగిరమ్మ, కొండమ్మ, ధరణి వాటర్ సెక్షన్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహించడం వల్లే సమ్మె దీర్ఘకాలంగా కొనసాగుతోందని మున్సిపల్ కార్మికులు అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారానికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. జగనన్న ఇచ్చి హామీలు 'గోవిందా గోవిందా' అని పంగనామాలతో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయకుమార్, కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) కోశాధికారి రాఘవేంద్ర, సహాయ కార్యదర్శులు రవికుమార్, మోహన్, ఉపాధ్యక్షులు గుర్రమ్మ రమాదేవి ప్రమీలమ్మపాల్గొన్నారు. **బద్వేలు :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 9వ రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి జగనన్న కార్మికులకు ఇచ్చిన హామీలు గోవిందా.. గోవిందా అంటూ పంగనామాలతో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె, ఆందోళనలు దీర్ఘ కాలం కొనసాగటానికి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, న్యాయ సమ్మతమైన సమస్యలను అంగీకరించి సమ్మెకు ముగింపు పలకాలని కార్మికులు, ప్రజలు కోరుకుంటున్నా, ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనం వీడి, ప్రత్యక్షంగా జోక్యం చేసుకోని కార్మిక డిమాండ్లను అంగీకరించి సమ్మె పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికులు చేస్తున్న సమ్మె, ఆందోళనలకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు మద్దతు పలకాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, కోశాధికారి కాలువ శివకుమార్, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరు పాలయ్య, కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య,తేళ్ల కిరణ్, ఇండ్ల చంద్రశేఖర్, పాతర పెంచల వరప్రసాద్ పాల్గొన్నారు.



క్లాప్ వాహనాన్ని అడ్డుకుంటున్న మున్సిపల్ కార్మికులు



బద్వేల్‌లో పంగనామాలతో నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

సమ్మె విరమించకపోతే

శాఖాపరమైన చర్యలు : కలెక్టర్

కడప అర్బన్ : సమ్మె బాటలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది ఈ నెల 5లోపు తిరిగి విధుల్లో చేరాలని, సమ్మె విరమించకపోతే ప్రభుత్వ నిబంధనల మేరకు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విజయ్ రామరాజు హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో అంగన్వాడీ సిబ్బంది సమ్మె విరమణ కోరుతూ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది చేపడుతున్న సమ్మె కారణంగా ఆయా కేంద్రాల పరిధిలో బాలింతలు, గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి ప్రయోజనాలకు ఆటంకం కలుగుతో ందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను చాలావరకు నెరవేర్చేందుకు ఒప్పుకుందని చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం, చిన్నారులు, బాలింతలు, గర్భి ణుల ఆరోగ్యం, పోషణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో సమ్మె విరమించేలా నచ్చజెప్పాలని సంబందిత అధికారులకు కలెక్టర్ మరోమారు తెలియజేశారు.

సర్పంచ్‌ల శంఖారావంలో నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

మంగళగిరి టిడిపి ప్రధాన కార్యాలయ ఆవరణలో జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొనే సమావేశంలో పంచాయతీతోనే ప్రగతి గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌ల సమర శంఖారావం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో బద్రిపల్లే సర్పంచ్ భర్త గుత్తి వీర నారాయణ యాదవ్, మల్లేపల్లి సర్పంచ్ భర్త చిలమల నారాయణ, భూమాయపల్లి సర్పంచ్ వెంకట సుబ్బయ్య, శివపురం సర్పంచ్ కొండా భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో సభా వేదికవద్ద వారు కలిశారు.

అంతిమ సంస్కారాలకు ఆర్థిక సాయం

చెన్నూరు : మండలంలోని కొండపేటకు చెందిన పైడికాల్వ ఉత్తన్న (60) మృతిచెందారు. విషయాన్ని కొండపేట వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్‌కు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందిస్తూ పి. రవీంద్రనాథ్‌రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5 వేలు అంతిమ సంస్కారాల కోసం మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర, ఎంపిటిసి, నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ కిరణ్, బూత్ ఏజెంట్ మోషే పాల్గొన్నారు.

వేలం పాటలో 'గంగమ్మ'కు ఆదాయం

చింతకొమ్మదిన్నె: స్థానిక కొత్తపేట పరిధిలో వెలిసిన శ్రీ గంగమ్మ దేవస్థాన వేలంపాటలో ఆలయానికి భారీగా పెరిగినట్లు ఆలయ ఇఒ సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. టెంకాయల విక్రయం కోసం నిర్వహించిన వేలం పాటను జి. రాజశేఖర్‌రెడ్డి రూ. 4.25 లక్షలకు దక్కించుకున్నారని తెలిపారు. తలనీలాల వేలం పాటను పుల్లయ్య అనే వ్యక్తి రూ. 3. 60 లక్షలకు, కొబ్బరి చిప్పలు సేకరించడానికి రామాంజనేయులు రూ. 34 వేలకు దర్కించుకున్నారని పేర్కొన్నారు. వచ్చిన ఆదాయన్ని ఆలయ అభివృద్ధికి కోసం వినియోగిస్తామని చెప్పారు. కార్యక్రమం ఆలయ చైర్మన్ విశ్వనాథ రెడ్డి, దేవాదయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం

కాశినాయన : జిల్లాలో ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలపై ఎస్‌టియు నిరంతర పోరాటం చేస్తుందని ఆ శాఖ జిల్లా కౌన్సిలర్ యు.సుబ్రమణ్యం తెలిపారు. బుధవారం మధ్యాహ్న సమయంలో మండల విద్యాశాఖ అధికారి ప్రేమ్ సాగర్ చేతల మీదుగా ఎస్‌టియు కేండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలన్నీ సమస్యలు వచ్చినప్పుడు ఐక్యంగా పోరాటాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్‌టియు మండల శాఖ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపికి షాక్!

టిడిపిలోకి సిఆర్‌సి
జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ముంగిట అధికార వైసిపికి షాక్ తగిలింది. జిల్లా రాజకీయ నాయకుల్లో సీనియర్ నాయకునిగా పేరొం దిన వైసిపి ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య బుధవారం టిడిపిలో చేరడం ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికలకు సీరియస్‌గా కసరత్తు చేస్తున్న వేళ సొంత జిల్లా నుంచి వైసిపి తరుపున ఎమ్మెల్సీగా ఎంపికైన సీనియర్ నాయకుడు ప్రతిపక్ష టిడిపిలో చేరడం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య గెలిచే అవకాశాలు ఉన్న పార్టీని ఎంపిక చేసుకుని దాని వైపు మొగ్గు చూపడంలో అందె వేసిన చేయిగా పేరున్న సంగతి తెలిసిందే. ఇటువంటి రాజకీయ చాణక్యత కలిగిన నాయకులు అధికార పార్టీని వదలిపోతుండడం ఆసక్తికర చర్చకు ఆస్కారం ఇచ్చినట్లు అయిందని చెప్పవచ్చు. జిల్లాలో ఆయనకు బలమైన రాజకీయ ప్రాబల్యం లేకపోయి నప్పటికీ బలమైన సామాజికవర్గాన్ని కలిగి ఉండ డం బలమైన సంకేతాలు ఇచ్చినట్లు అవుతుందనడంలో సందేహం లేదు. 2009 ఎన్నికల ముంగిట ప్రజారాజ్యం పార్టీలో చేరడం, 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట వైసిపి వైపునకు మొగ్గు చూపించడం, ఎమ్మెల్సీ పదవిని దక్కించుకోవడం, 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట మళ్లీ సొంత గూటి (టిడిపి)కి చేరిపోవడం గమనార్హం. పార్టీ మారిన ప్రతిసారీ తన రాజకీయ భవిత వ్యానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసు కోవడం ప్రత్యేకత. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార, ప్రతి పక్షాలు హోరాహోరీగా తలపడుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష టిడిపి తీర్థం తీసుకుని త్వరలో వైసిపి గుట్టును బయటపెడతానని వ్యాఖ్యా నించడం చర్చనీయాంశంగా మారింది.



చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరుతున్న రామచంద్రయ్య

ఎల్ఐసిలో వేతన సవరణ తక్షణం చేపట్టాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎల్ఐసి యాజమాన్య సంస్థలో వేతన సవరణ తక్షణం చేపట్టాలని సిబ్బంది సంఘాల జాయింట్ ఫ్రంట్ నాయకులు జె.చంద్రపాల్, అవధానం శ్రీనివాస్, శైలజ డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అలవలపాటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్‌లో చర్చలని ఉద్యోగ సంఘాలను ఆహ్వానించి, వాటిని అర్థాంతరంగా వాయిదా వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ రంగంలో వేతన సంవత్సరం చర్చలు కొలిక్కి వచ్చాయని, ఎల్ఐసి లో వేతన సవరణ గడువు ముగిసి 18 నెలలైనా, ఇంకా చర్చలే ప్రారంభం కాకపోవడం అన్యాయమని వాపోయారు. ప్రయివేట్ కంపెనీల నుంచి అనైతిక పోటీ తర్వాత కూడా బీమా రంగంలో ఎల్ఐసిని ప్రపంచంలోనే 4వ బలమైన బీమా సంస్థగా నిలబెట్టిన ఘనత సిబ్బందిదేనని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ల నాయకులు సుధీకర్, ఎల్లారెడ్డి, అక్బర్ బాషా, సరళ, వారిజాతమ్మ, అయ్యవారు రెడ్డి, నజీరుల్లా, కుమార్, శ్రీకృష్ణ, వసుప్రద, అమీనా పర్వీన్, అప్పయ్య పాల్గొన్నారు.

మత్స్యకారులకు టివిఎస్ స్కూటర్లు పంపిణీ

ప్రజాశక్తి-చెన్నూరు

స్థానిక బెస్త కాలనీకి చెందిన ఐదుగురు మత్స్య కారులకు బుధవారం టిడిఎస్ స్కూటర్లను కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రూ. 75 వేలు విలువ చేసే వాహనాన్ని 40 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు ఇవ్వడమే కాకుండా వారికి ఐస్ బాక్స్ కూడా అందజేస్తారని చెప్పారు. మత్స్యకారులు స్కూటర్లపై గ్రామాలకు వెళ్లి చేపల వ్యాపారం చేసుకోవడానికి వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు 60 శాతం సబ్సిడీతో, ఇతరులకు 40 శాతం సబ్సిడీతో రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు (ఫిష్ కియోస్క్), రూ. 50 లక్షల (ఫిష్ వేల్యూ ఆడేడ్) విలువ గల మత్స్య రంగానికి సంబంధించిన పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆసక్తి కలిగిన వారు మత్స్య శాఖను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆయన సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం శర్మ, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, మడక వెంకటసుబ్బయ్య, రామాంజనేయులు, డాక్టర్ పిచ్చయ్య, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు వెంకటరమణ మత్స్య అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్ గ్రామ మత్స్య సహాయకురాలు మస్తానమ్మ, మత్స్యకారులు పాల్గొన్నారు.

షర్మిలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-కడప

కడప విమానాశ్రయంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను బుధవారం కడప నగర కాంగ్రెస్ నాయకులు వై విష్ణు ప్రీతం రెడ్డి, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కేంద్ర నాయకులతో కలిసిన తర్వాత అన్ని విషయాలు వెల్లడిస్తానని చెప్పారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెన్నపూస మధురెడ్డి, సమాచార హక్కు చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళబాబు, సుబ్బారెడ్డి, అమీర్, సురేష్, లావణ్య, శంకర్, అఖిల్ పాల్గొన్నారు. **వేంపల్లె:** మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో బస చేసిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డిని వైసిపి, కాంగ్రెస్ పలువురు నేతలు కలిశారు. ఇడుపు లపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్ద వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి, బ్రదర్ అనిల్‌కుమార్, తల్లి వైఎస్ విజయమ్మ, కుమారుడు రాజారెడ్డి, కుమార్తె అంజలి, కోడలు అట్లూరి ప్రియతో వియ్యంకులైన అట్లూరి శ్రీనివాస్, మాధవిలత, ఏదిద్యాహ్‌లతో కలిసి బుధవారం ఉదయం 10.45 నిమిషాలకు చేరుకున్నారు. వైఎస్ఆర్ ఘాట్ లోపలి వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బందితోపాటు ఏ ఒక్కరిని అనుమతించకుండా వైఎస్ఆర్, అట్లూరి కుటుంబ సభ్యులు మాత్రం వెళ్లి ఏకాంతంగా దాదాపు గంటపాటు ప్రార్థనలు చేశారు. అనంతరం కడప నుండి ప్రత్యేక విమానంలో విజయవాడలోని తాడేపల్లికు వెళ్లి సిఎం జగన్ కలవనున్నట్లు తెలిసింది. ఆమెను కలిసిన వారిలో సీనియర్ నేత సింగారెడ్డి జయరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర జనరల్ సెక్రటరీ లీలావతి, అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణా, ధ్రువకుమార్‌రెడ్డి, రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు పృధ్వీ, పీలేరు ఇన్‌ఛార్జి సోమశేఖర్‌రెడ్డి, మదనపల్లె సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు శాంతయ్యతో అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాకు చెందిన పలువురు నాయకులు కలిశారు.



వేంపల్లె : షర్మిలను కలిసిన వైసిపి, కాంగ్రెస్ నాయకులు


డాక్టర్ సుజాతతో ఆర్‌సిడిఎస్ సభ్యులు

ప్రతినెలా పౌష్టికాహారం అందిస్తాం

ప్రజాశక్తి - కొండాపురం

కొండాపురం ప్రాథమిక వైద్యశాలలో ప్రతినెల పరీక్షలు చేయించుకునే గర్భిణులకు పౌష్టికాహారం, భోజన వసతి ఏర్పాటు చేస్తామని రెడ్డి కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆలమూరు జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులు మధ్యాహ్నం సరైన భోజన వసతిలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ స్పందిస్తూ.. తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ సంస్థ పేదలకు కోసం ఎంతో మంచి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిడిఎస్ రాయలసీమ మీడియా కన్వీనర్ జె.ప్రభంజన్ రెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా ఆర్‌సిడిఎస్ మీడియా అధ్యక్షులు వి.లింగేశ్వరరెడ్డి, సభ్యులు ఎన్.హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ విజయానికి అహర్నిశలు కృషి

- వైసిపి మండల యూత్ అధ్యక్షులు ఓబులు సిద్ధ

ప్రజాశక్తి - ముద్దనూరు

వైసిపి విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓబులు సిద్ధ తెలిపారు. ఆయన వైసిపి మండల యూత్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆ మేరకు ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు సిఎం క్యాంపు కార్యాలయం నుండి ఉత్తర్వులు అందినట్లు సిద్ధ తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన బుధవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల యూత్ అధ్యక్షులుగా నియమించిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపిపి మునిరాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడుతానని పేర్కొన్నారు. ప్రజల ప్రభుత్వమైన వైసిపి మళ్లీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు తమ విలువైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో జగనన్నను ముఖ్యమంత్రిగా, సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని సిద్ధ కోరారు.

టార్గెట్ బాల్ పోటీలకు విశ్వజ్యోతి విద్యార్థులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆ మేరకు పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి బుధవారం మాట్లాడుతూ తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు టార్గెట్ బాల్ స్టేట్ ప్రెసిడెంట్ సంధ్య తెలిపారని పేర్కొన్నారు. ఈ నెల 13 నుంచి తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటలో జరగబోయే 5వ యువజన జాతీయ టార్గెట్ బాల్-ఛాంపియన్ షిప్ పోటీలకు తమ విద్యార్థులు వెళుతున్నారన్నారు. ఇందులో వై.దివ్యసాయిరెడ్డి, జశ్వంత్, దాదాపీర్, సౌమ్య, ప్రదీప్ ఉన్నారన్నారు. వీరిని విశ్వజ్యోతి స్కూల్ కరస్పాండెంట్ మారెడ్డి, ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవరాయుడు, బలరామిరెడ్డి, షాహీనా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాతకు అభినందనలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక సాయికాంత ఆస్పత్రిలో పులివెందుల పట్టణానికి చెందిన మహబూబ్ బీ అనే గర్భిణి ప్రసవానికి రాగా, ఆమెకు ఎబి పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్ శారద సూచించారు. ఆమె భర్త నరేంద్ర ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణను సంప్రదించగా ప్రొద్దుటూరుకు చెందిన విద్యుల నిర్మాణపోచేస్తున్న కమల్‌బాషాచే రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికి 10సార్లు రక్తదానం చేసిన కమల్‌బాషాను అభినందించారు.

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు శుభపరిణామం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు చట్టం సొమ్మొకడిది సోకొకడిది అనే చందంగా మారి, గ్రామ ప్రజలకు దినదిన గండంగా మారి, మానసిక ఒత్తిడికి గురిచేస్తోందని, భూ హక్కుల చట్టానికి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు శుభపరిణామని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ మలేపాటి ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపి ల్యాండ్ టైటిల్ యాక్ట్ భూ హక్కుల చట్టం 2022 ప్రజల పాలిట శాపంగా మారుతుందని రాష్ట్రంలోని పలు ప్రజాసంఘాల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలిండియా లాయర్స్ యూనియన్, బార్ కౌన్సిల్ కర్నూల్ బార్ అసోసియేషన్ వేసిన పిల్స్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరగడం ప్రభుత్వ ఇచ్చిన ఉత్తర్వులపై ఏపి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వెల్లువెత్తిన నిరసనలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు పునరాలోచించి ఉపసంహరించుకోవాలని ప్రతాప్‌రెడ్డి రాష్ట్ర ప్రజల, న్యాయవాదుల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం

పులివెందుల రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో 'బాలికల ఆరోగ్యమే-భవిష్యత్ తల్లుల ఆరోగ్యం' అనే అంశంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కుటుంబంలోని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని ఆరోగ్యంగా ఉంటూ ఉన్నతంగా చదవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని బాలిక దశ నుండే వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, శారీరక వ్యాయామంతో, మానసిక ధృఢత్వం కలిగి ఉండాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన తల్లులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రైలు కిందపడి గ్యాంగ్‌మెన్ మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కోడూరు గ్రామం వద్ద బుధవారం ఉదయం భారతి సిమెంట్ రైల్వే ట్రాక్‌పై ప్రమాదవశాత్తు రైలు కిందపడి గ్యాంగ్‌మెన్ ఇల్లూరు చంద్రఓబుల్ రెడ్డి (50) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కమలాపురం మండలం నల్లింగాయపల్లె గ్రామానికి చెందిన చంద్రఓబుల్‌రెడ్డి భారతి సిమెంట్ కర్మాగారానికి చెందిన రైల్వే ట్రాక్ రిపేరు చేయుటకు కోడూరు గ్రామం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. ట్రాక్ రిపేరు అనంతరం ట్రాక్ వెంబడి ఉన్న గులకరాళ్లపై నడుచుకుంటూ వెళుతుండగా.. ప్రమాదవశాత్తు భారతి సిమెంట్స్ నుండి ఎర్రగుంట్ల వైపు వెళుతున్న గూడ్స్ రైలు కిందపడి మృతి చెందారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

9 మద్యం బాటిళ్లు స్వాధీనం

వేంపల్లె : వేంపల్లెలో అక్రమంగా విక్రయాలు చేస్తున్న 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చాంద్‌బాషా తెలిపారు. సమాచారం మేరకు బుధవారం వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయగా రంగారెడ్డి అనే వ్యక్తి మద్యం విక్రయాలు చేస్తున్న విషయం బయటపడింది. దీంతో 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని రంగారెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేశామన్నారు.

జాతీయ రహదారి పనుల్లో అవకతవకలు

ప్రజాశక్తి - కొండాపురం

మండలంలో చేపడుతున్న నూతన జాతీయ రహదారి పనుల ప్రారంభంలోనే పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలున్నాయి. జాతీయ రహదారి నిర్మాణం పనులు చేపట్టిన సిఆర్ అసోసియేషన్ కాంట్రాక్టు సంస్థ 'ఆది నుండి నాశిరకం పనులకు'కు తెరలేపింది. ముందుగా ప్రారంభంలోనే విద్యుత్ విస్తరణ పనులను చేపట్టారు. ఈ పనుల నిర్మాణంలో టవర్ల ఏర్పాటులో నాశిరకం కాంక్రీట్ పనులు చేపట్టడం.. తక్కువ మోతాదులో కాంక్రీట్ వేసి విద్యుత్ వైర్లు ఏర్పాటు చేశారు. టవర్లకు భూమి లోపలికి కాంక్రీట్ వేసి, కోపింగ్ కాంక్రీట్ లేకుండా విద్యుత్ వైర్లు బిగించారు. ఇందువల్ల భవిష్యత్‌లో టవర్లు తుప్పు అవి కూలిపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జాతీయ రహదారిపై వాహనాల తాకిడీ ఎక్కువ. అలాంటి సమయంలో టవర్లు కూలిపోతే జరిగే


కోపింగ్ లేకుండా ఏర్పాటైన టవర్లు

ప్రమాదాలకు బాధ్యులు ఎవరు అని ప్రశ్నిస్తున్నారు. అన్ని టవర్లకు కోపింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇక్కడ అలా కాకుండా దాదాపుగా 300 విద్యుత్ స్తంభాలు పాత వాటినే వినియోగించారు. ఇలా ఏర్పాటు చేయడం వల్ల సంస్థకు లక్షల రూపాయలు మిగులుతుంది. ఈ విధంగా పాత స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల అవి భవిష్యత్తులో విద్యుత్ పనుల నిర్వహణ సమయంలో కూలిపోయే ప్రమాదం లేకపోలేదు. విద్యుత్ అధికారులకు తెలిసి కూడా మిన్నకుండా పోవడంతో ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంతవరకు విద్యుత్ అధికారులు పరిశీలించలేదని సమాచారం. ఇప్ప టికైనా జాతీయ రహదారి అధికారులు శ్రద్ధ వహించి ఇక్కడ ఏర్పాటు చేసిన నాశిరకమైన పనులపై చర్యలు తీసుకోవాలని, కొత్త స్తంభాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ అరెస్టులు అన్యాయం

ప్రజాశక్తి- కడప అర్బన్

మెగా డిఎస్‌సి విడుదల చేయమంటే అక్రమ అరెస్టులు చేయించడ తగదని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు పేర్కొన్నారు. ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదల చేయాలని విజయవాడ లోని విద్యా శాఖ మంత్రి బొత్ససత్యనారాయణ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ఆందోళన అందజేస్తున్న నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసరిస్తూ బుధవారం పూలే సర్కిల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏటా డిఎస్‌సి విడుదల చేస్తామని హామీ ఇచ్చి గడిచిన నాలుగు సంవత్సరాల ఏడు నెలలు గడు స్తున్నా ఒక్క డిఎస్‌సి కూడా విడుదల చేయకపోవడం దారుణం అన్నా రు. రానున్నది ఎన్నికల కాలమని, నిరుద్యోగులు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్య క్షులు విజయ్ పవన్ నాయకులు ఉదయ్ గిరి బాషా పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** అక్రమ అరెస్టు చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్‌రాజ్ తెలిపారు. విజయవాడలో డివైఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను నిరసిస్తూ ప్రొద్దు టూరు పట్టణంలో ఉన్న గాంధీరోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రవి, బాలు, శీను, మహేష్‌బాబు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఉద్యమకారులను ప్రభుత్వం అరెస్టు చేయడం తగదని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నంద్యాల తులసీశ్వర్ యాదవ్ అన్నారు. నిరసన కార్యక్రమంలో పట్టణ నాయకులు రాఘవ, మహేష్, సూరి, నవీన్ పాల్గొన్నారు. **కడప అర్బన్ :** ప్రభుత్వం మెగా డిఎస్‌సిను విడుదల చేయాలని కోరుతూ విజయవాడలోని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పోలీసులు చేత అక్రమ అరెస్టు చేయడం అన్యాయమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఏటా డిఎస్‌సి విడుదల చేస్తామని హామీ ఇచ్చి గడిచిన నాలుగు సంవత్సరాల ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. **బద్వేలు :** ప్రభుత్వం మెగా డిఎస్‌సిని విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీలు మేరకు డివైఎఫ్ఐ నాయకులు విజయవాడలోని విద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమంలో పోలీసులు చేత అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జునలు తెలిపారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో పట్టణ నాయకులతో కలిసి వారు సమావేశాన్ని నిర్వహిం చారు. సమావేశంలో డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ సి.గురుదేవి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి సురేష్, కెవిపిఎస్ నాయకులు రాయప్ప, ఐద్వా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి రత్తమ్మ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని జమ్మలమడుగు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, కార్యదర్శి అల్లం సూర్య నారాయణ, నల్లంశెట్టి నాగార్జున సంయుక్తంగా తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రను కారణం చెప్పకుండా, నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కార్యక్రమంలో జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ పవన్‌కుమార్, జనసైనికులు టి.హరినాథ్‌రెడ్డి, ఆవుల వినయ్‌కుమార్, షేక్ మహబూబ్ బాషా, అల్ల బకాష్, షాకీర్ బాషా పాల్గొన్నారు. **మైదుకూరు :** రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకుడు బొజ్జ దశరథరామిరెడ్డి అరెస్టు అక్రమమని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఎవి రమణ అన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు కోసం 2016 మే 21న కర్నూలు జిల్లా సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మించాలని పోరాటం చేసినందుకు దశరథరామిరెడ్డిని ప్రభుత్వం అరెస్టు చేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు, ఖాజీపేట మండల నాయకులు లక్ష్మయ్య, పట్టణ రైతు నాయకులు రామ్మోహన్, శ్రీనివాసులు, జేమ్స్, నాగరాజు పాల్గొన్నారు.



కడప : నిరసన తెలియజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

మధ్యాహ్న భోజనంలో నాసిరకం గుడ్లు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని చిలమకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో మంగళవారం కుళ్లిన నాసిరకం గుడ్లు విద్యార్థులకు పంపిణీ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం ఏ రోజు ఏ గుడ్డు వేయాలనే స్టాంప్ వేసి గుడ్లను సరఫరా చేస్తోంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డించిన ఉడికిన గుడ్లలో కొన్ని గుడ్లు కుళ్లిపోవడంతో విద్యార్థులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. ఎప్పటికప్పుడు తాజా గుడ్లు సరఫరా చేయకుండా రెండు వారాలకు సరిపడా ఒకేసారి చేస్తుండడంతో ఈ పరిస్థితి తలెత్తుతున్నట్లు స్థానికులు అంటున్నారు. విద్యార్థులకు నాసిరకం గుడ్లు పెట్టి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విష యాన్ని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన పాఠశాలను సందర్శించి గుడ్లను, వంట సరు కులను పరిశీలించారు. గుడ్లు ఉడికించే ముందు నీటిలో వేసి


కుళ్లిపోయిన గుడ్డు, పాఠశాలలో వంట సరుకులను పరిశీలిస్తున్న ఎంఇఒ

తెలియాడే గుడ్లను విద్యార్థులకు సరఫరా చేయకుండా మిడ్ డే మీల్స్ కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీతో మాట్లాడి నాసిరకపు గుడ్లను సరఫరా చేయకుండా చూస్తామన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం జన విజ్ఞాన వేదిక నాయకులు సుజన్‌కుమార్, బాలబయన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులురెడ్డి, ఎంఇఒ-2 వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. దేశంలో బాలికలకు మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జీవితాంతం పనిచేసిన సంఘ సంస్కర్త అని వక్తలు కొనియాడారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జయరాజు, సుప్రదీప్, పాఠశాల ఉపాధ్యాయులు తులసి ఈశ్వరయ్య, చంద్రఓబులరెడ్డి, గోపాలరెడ్డి, యోహాన్, శంకర్‌రెడ్డి, ప్రభుకుమార్, ఉపాధ్యాయురాలు రాణి, సుభాషిని, ప్రమీల, సుగుణ, జయప్రద, సుబ్బమ్మ, పావని పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థినులకు, మహిళలకు ఆదర్శమని ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాలికల హాస్టల్‌లో వార్డెన్ చేతుల మీద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కడప అర్బన్ :** ఆధునిక భారత చరిత్రలో ధ్రువతార సావిత్రిబాయిపూలే అని బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాస కోదండరాం అన్నారు. బుధవారం కొత్త మాధవరంలోని జడ్‌పి హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర తరగతి, విద్యార్థులకు చాక్‌లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి చరణ్, ఆలూరు వెంకట సుబ్బయ్య, గంజి సుబ్బారాయుడు, శేషయ్య, జలదుర్గం వెంకటేష్, గోసంగి అయ్యావారయ్య, ఎంపి కృష్ణయ్య, కల్లేపల్లి వెంకటరమణ, శ్రీహరి, సోమా వెంకట రమణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాకరాపేటలో** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కేశమ్మని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి , రాధ, జూనియర్ అసిస్టెంట్ అనసూయమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో** సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత రిమ్స్ లోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ నీలవేణి, ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి లక్ష్మీదేవి విచ్చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, సీనియర్ బీసీ నాయకులు కళ్యాణ్ సుధాకర్ మునిరత్నం గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, సీనియర్ బిసి నాయకులు కల్యా సుధాకర్, మునిరత్నం గౌడ్, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ యాదవ్, ఉపాధ్యక్షులు పస్తాం అంజి మహిళలు జయశ్రీ, ధనలక్ష్మి,వెంకట లక్ష్మమ్మ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ముగిసిన వనవాసం

ప్రజాశక్తి - వేంపల్లె

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి వనవాసం ముగిసిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణా రెడ్డి, లీలా శ్రీనివాస్, సోమశేఖర్‌రెడ్డి, చెన్నకృష్ణ, పఠ్వీ, శ్రీనివాస్ బుధవారం వేంపల్లెలో తులసిరెడ్డిని కలిశారు. అలాగే రాజకీయాలపై అన్నమయ్య జిల్లా నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తున్నట్లు చెప్పారు. తెలంగాణాలో 10 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చినట్లే ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. త్వరలో ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, డికె శివకుమార్ వంటి కాంగ్రెస్ అగ్ర నాయకులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారని తులసిరెడ్డి చెప్పారు. కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పార్టీ కోసం పని చేయాలని కోరారు. కాంగ్రెసు పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

తులసిరెడ్డి పరామర్శ

వేంపల్లెలోని బలిజ వీధికి చెందిన కాంగ్రెస్ నేత వేమయ్యను పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పరామర్శించారు. ఇటీవల కాంగ్రెసు నేత వేమయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం వేమయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్ పాల్గొన్నారు.

వీధిలైట్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పులివెందుల రూరల్ : పులివెందుల పురపాలక పరిధిలో వీధిలైట్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి.వరప్రసాద్ సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి నీటి సరఫరా, వీధి లైట్ల నిర్వహణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వీధి లైట్లు ఎక్కడ అవసరమో గుర్తించి ఆ ప్రాంత కౌన్సిలర్‌కు తెలిపి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వీధి లైట్ల నిర్వహణలో నిర్లక్షం వహిస్తున్న సిబ్బందిపై చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - దువ్వూరు

సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ విజయ్‌రామరాజు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ సభ భవనంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కారం చేసేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి అధికారులకు పలు సూచనలు కూడా చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న చెబుతాం కార్యక్రమంలో రైతులు, ప్రజలకు ఏమైనా సమస్యలుంటే ఈ కార్యక్రమం ద్వారా సమస్యలు నివారించేందుకే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు, వైసిపి సమన్వయ కార్యకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు

రామరాజ్యంలా జగన్ పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైదుకూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన రామరాజ్యంలా ఉందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. పట్టణంలోని వినాయక నగర్‌లో పెంచిన పెన్షన్ డబ్బులను బుధవారం ఆయన స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం రెవెన్యూ కాలనీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అన్నీ నెరవేర్చారన్నారు. చంద్రబాబు హయాంలో పెన్షన్ కోసం కార్యాలయం చుట్టూ తిరిగే వారని, నేడు వాలంటరీ వ్యవస్థ ద్వారా పెన్షన్ దారులకు ఇంటి వద్దకే ఒకటో తేదీ పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. **వేంపల్లె :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంపుతో వృద్ధుల్లో ఆనందం వ్యక్తమవుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అలిరెడ్డిపల్లె సచివాలయంలో బుధవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని సిఎం జగన్ రెడ్డి నేరవేర్చుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చింతలమడుగుపల్లె సొసైటీ మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, బూత్ కన్వీనర్ వి.వి.నారాయణరెడ్డి, సచివాలయ సెక్రటరీ లక్ష్మణరావు, వాలంటీర్లు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చారని నాలుగో వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ అన్నారు. బుధవారం జనవరి నుండి రాష్ట్రంలోని ప్రతి లబ్ధిదారుడికి రూ.3000 పెన్షన్ ఇస్తామని పాదయాత్ర లో చెప్పాడన్నారు. ఆ మేరకు ముఖ్యమంత్రి బుధవారం పెంచిన పింఛన్లు కాకినాడలో పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిధిగా మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ చంద్రమౌళి, సచివాలయం కార్యదర్శులు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. **చెన్నూరు :** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్, ఉప మండల అధ్యక్షుడు ఆర్‌ఎస్ఆర్, మండల కన్వీనర్ జీవన్ భాస్కర్ రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామ్మూర్తి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎర్ర సాని మోహన్ రెడ్డి, ఉమ్మడి సుదర్శన్ రెడ్డి, రఘురాం రెడ్డి, దుంప నాగిరెడ్డి, కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, కేశవరెడ్డి సర్పంచి వెంకటసుబ్బయ్య చిన్న పరిశ్రమల డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం శర్మ, యుపిఆర్‌డి సురేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణ, ఎపిఎం గంగాధర్ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, శ్రీనివాసరాజు వాలంటీర్లు పాల్గొన్నారు **ఒంటిమిట్ట :** రాజంపేట నియోజకవర్గ ప్రజలు కొత్త సంవత్సరంలో ఆనందంగా సుఖశాంతులతో ఉండాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి అన్నారు బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కొత్త పెన్షన్ల దారులతో సమావేశం నిర్వహించారు ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒంటిమిట్ట మండలాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటి వేణు గోపాల్‌రెడ్డి , మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **కలసపాడు :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన నవరత్నాలలో భాగంగా వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ కానుకను ప్రతినెలా రూ. 3000 అందిస్తారని, ఎమ్మెల్యే డాక్టర్ సుధా , ఎమ్మెల్సీ గోవిం ద్‌రెడ్డి, ఎంపిడిఒ మహబూబ్‌బీ తెలిపారు. మంగళవారం మండలంలో వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ నెల నుంచి రూ. 3 వేలు వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు ఇస్తారన్నారు.

టిడిపితోనే అన్ని వర్గాల అభివృద్ధి

ప్రజాశక్తి - పెద్దముడియం

పెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామంలో బుధవారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో మినీ మేనిఫెస్టోలో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ఆరు పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఆ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని భూపేష్‌రెడ్డి కోరారు. అప్పుడే రాష్ట్రంతోపాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని వివరించారు. కార్యక్రమంలో పాపారాయుడు, నాగరాజు, పొన్నపురెడ్డి జయరామిరెడ్డి, బోడెన్న, వెంకటేష్, పెద్ద పెదయ్య, చిన్నపెద్దయ్య, శ్రీనివాసులు, సురేంద్ర, హరినాథ్, యుగంధర్, శేఖర్, సుబ్బారాయుడు, గంగాధర్, రాయుడు, సంజీవ, శ్రీనివాసులురెడ్డి, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

ఖాజీపేట : ఎన్నికల్లో ప్రజలందరూ వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లూరు పంచాయితీ డాంఖాన్‌పల్లెలో బుధవారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు వల్లనే సాధ్యమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మండల సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, గడ్డం జానకిరామ్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి సిద్ధారం ఖదిరుల్లా, రామానాయుడు, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ నాయుడు, తుట్టే రాము యాదవ్, గోవిందు సుబ్బయ్య, పుల్లయ్య నాయుడు, త్రిపురవరం హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నేత కమలాపురం ఫరూక్ అహ్మద్, కొంగాని వెంకటసుబ్బయ్య యాదవ్, కమలాపురం గౌస్, సరిటాల వీరయ్య, పిచ్చి నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనిక, అక్క హరిత అన్నారు. కొత్తపల్లి పంచాయతీ లింగాపురం పరిధిలో బాబు ష్యూరిటీ భవిష్య త్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు చేసే కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్య క్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, 6 వార్డ్ మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.